
# పెద్దతనం

సంగిరెడ్డి త్రివిక్రమరావు




"వసూ! టిఫిన్ రెడీ చేసెయ్, టైంలేదు" – బాత్‌రూంలో నుండి ఒళ్ళు తోముకుంటూనే కేక వేసాడు శేఖరం

ఆఁ ఆఁ అంటూ సమాధాన మిచ్చి ఆ ఏర్పాటులో ఉంది వసంత శేఖరం గదిలోకి వచ్చి ఒళ్ళు తుడుచుకొంటున్నాడు

వసంత టిఫిన్ తెస్తూ, పోనీ చెప్పకపోయారా? బాత్ రూంకే తెచ్చేద్దును టిఫిన్ సబ్బు చేతుల్తోనే తినేద్దురుగా అంది నవ్వుతూ

శేఖరం గబగబా బట్టలు మార్చుకొంటూ సరసాల కిప్పుడు సమయంలేదు జోకులు మానేసి, ఆ బేగుసర్దు' అంటూ, అంతలోనే గుర్తొచ్చి, చూడూ షర్టు వరండాలో వదిలేసాను జేబులో డబ్బుంది తెయ్యి ఫైవ్‌హండ్రడ్ అన్నాడు

ఐదొందలా? తమరెంత తీసికెడుతున్నారూ?' అని అడిగింది వసంత

జగన్నాధానికో రెండొందలిచ్చాను మళ్ళీ ఇచ్చేస్తాడు' అన్నాడు శేఖరం

బాగుంది అన్నట్టు తలపంకించింది వసంత శేఖరేమీ దుబారా మనిషికాడు అయినా అపాటి అసంతృప్తి ప్రకటించడం ఎందుకైనా మంచిదని ఆమె అభిప్రాయం

శేఖరం ఆఫీసు పనిమీద రాజమండ్రి వెళ్తున్నాడు బండికి ఇంకా అరగంటే టైముంది అనుకోని ప్రయాణం అవటంవల్ల ఎంత తెముల్చుకున్నా టైముచాల లేదు అందుకే ఉరుకులూ పరుగులూ అన్నట్టు కాగితాలూ అవీ సర్దుకుంటూ కంగారు పడిపోతున్నాడు

"ఈయనగారి కంతా కంగారే పైగా అన్నింట్లోనూ కావాల్సినంత అలక్ష్యం లేకపోతే జీతం డబ్బులున్న షర్టును వరండాలో వదిలేయడ మేమిటి? వసంత విసుక్కుంటూ వరండాలోకి వెళ్ళింది

హేంగర్ ఉన్నా షర్టుని సోఫా మీద వదిలేశాడు శేఖరం షర్టు తీసి డబ్బు లెఖ్ఖించింది వంద కాగితాలు ఐదున్నాయి అంతలో బయటనుండి బాబు ఏడ్పు విన్పించింది బిగ్గరగా అదిరిపడి చూసింది గుమ్మంలోకి అనంతయ్యగారు ఏడుస్తున్న కుర్రాణ్ణి చేతుల్లో అడ్డంగా పట్టుకొని లోపలికి వస్తున్నారు చేతిలోని డబ్బు షర్టులోనే ఉంచేసి, దాన్నక్కడే పడేసి,

ఏమయ్యిందండీ?' అంటూ అనంతయ్యగారి కెదురెళ్ళింది వసంత

"గట్టుపైనుండి జారి క్రింద పడ్డాడమ్మా అంటూ బాబుని వసంతకు అందించాడాయన

కొడుకుని అక్కడే సోఫాలో కూర్చొబెడుతూ వాడు నోరింత చేసుకు ఏడుస్తుంటే, "ఇదిగో ఇక్కడ తగిలినట్టుంది" అంటూ వాడితల నిమురుతూ అగ్గగ్గ లాడింది వసంత

'పెద్ద దెబ్బేమీ కాదమ్మా ఏదైనా అమృతాంజనం లాంటిది రాస్తే సరిపోతుంది ఊరడిస్తూ అన్నాడు అనంతయ్య

కనీసం గదిలోంచి బయటికి రాకుండానే వీడి కిది మామూలే, ఇంకీవిడ పెద్ద రాద్ధాంతం చేస్తుందేం?" అనుకొంటూ తన పనిలో తనున్నాడు శేఖరం

బాబు ఇంటికప్పు ఎగిరి పోయేలా ఏడుస్తున్నాడు

అనంతయ్యగారితో ఒకసారి పట్టుకోండి అయింట్‌మెంట్ తెస్తాను అంటూ వసంత ఇంట్లోకి నడిచింది గదిలోనుండి వెళ్తూ బాబు పడిపోయాడండీ, వినపళ్ళేదా?' అంటూ పరుగులాంటి నడకతో లోపలికి వెళ్ళింది అక్కడే అంట్లు తోముతున్న పనిమనిషిని ఒక కసురు కసరడంతో అది ఎగిరిపడి చేతులు కడిగేసుకొని వరండాలో కెళ్ళింది చంటాడు అనంతయ్య గారిని ఎగర గొట్టేస్తున్నాడు అప్పటికే వాడి అరుపులు వినిపించి పక్కింటి రమణమ్మ కూడా పరుగెత్తు-కొచ్చింది వసంత మేనమామ సుబ్రమణ్యం కూడా వచ్చాడు అప్పుడే

శేఖరం అన్నీ సర్దుకుని ఒకసారి కొడుకుని పరామర్శించి, వసంతతో మరినేవస్తాను చిన్నదెబ్బే ఫ్ఫరేంపర్వాలేదు కావలిస్తే సాయంత్రం డాక్టరుకి చూపించు, అంటూ, అనంతయ్య గారితోనూ, సుబ్రమణ్యం తోనూ చెప్పి శేఖరం బయలు దేరాడు వెళ్ళేముందు తాను రావటానికి ఒకటి రెండు రోజులు ఆలస్యం కావచ్చుని వసంతకు చెప్పి వెళ్ళాడు

వసంత కొడుకుని భుజాన వేసుకొని ఊరడించ సాగింది సుబ్రమణ్యం కూడా బాబు ఏడుపు మాన్పేందుకు ఏవో కోతి చేష్టలు చేస్తూ అవస్థ పడుతున్నాడు రోజుకోసారన్నా బాబు పడిపోవటం గురించీ, శేఖరం అలక్ష్యం గురించీ చెప్పుకొస్తోంది వసంత రమణమ్మతో మొత్తానికి అందరూ కలసి వాడిని కొంచెం నిమ్మళింప జేసే సరికి ఓ పదినిముషాలకు పైనే పట్టింది

మరి నే వెళ్తానమ్మా అంటూ అనంతయ్య చెప్పి వెళ్ళిపోయాడు మళ్ళీ వస్తానని రమణమ్మ కూడా వెళ్ళిపోయింది

కొంతసేపుండి సుబ్రమణ్యం కూడా వెళ్ళిపోయినాక – గుర్తొచ్చింది వసంతకు, వరండాలో డబ్బు వదిలేసిన సంగతి వెంటనే కంగారుగా వరండాలోకి వెళ్ళింది సోపాలో షర్టు అలానే పడిఉంది ఆత్రుతగా చూస్తే జేబులోని డబ్బు అలానే ఉండటంతో 'హమ్మయ్య' అనుకొంది 'ఇంకానయం' అనుకొంటూ యదాలాపనగా కాగితాలు లెఖ్ఖించింది ఒకనోటు తక్కువ! నాలుగు వందలే ఉన్నాయి! గుండె ఝల్లుమంది మళ్ళీలెఖ్ఖించింది తిరిగి తిరిగి లెఖ్ఖించింది వందతక్కువ! చుట్టూ కలియ చూసింది వరండా అంతా వెదకింది సోపామీదా, కుర్చీల ఇరుకునా, కుట్టు మిషన్‌పైనా – శేఖరం షర్టుని దులిపి దులిపి, వెదకినా లాభం లేక పోయింది

షర్టులో ఐదువందలు ఉన్నాయని చెప్పాడు శేఖరం తను వాటిని లెఖ్ఖించింది అప్పుడు సరిపోయాయి కదా! అంతలో బాబుకి దెబ్బతగలడంతో ఆ కంగారులో డబ్బు ఆ షర్టులోనే ఉంచేయటం తనకు ఇంకాగుర్తుంది మరి ఇంతలోనే ఏమైపోతుంది? ఎవరో తీసేసి

ఉండాలి!

వసంతను ఆలోచనలు ముసురు కొన్నాయి పదాపరకా? వందరూపాయలు! తను బాబుకు దెబ్బ తగిలిన గొడవలో ఉండి చేతిలో డబ్బు అజాగ్రత్తగా షర్టులో ఉంచేసింది ఎవరికంట పడిందో ఒక కాయితం మాయం చేసేసారు ఎవరై ఉంటారు?

ఆ సమయంలో ఇంట్లో ఉన్న వారందరినీ ఒకసారి జ్ఞాపకం చేసుకొంది వసంత సుబ్రమణ్యం పనిమనిషి రాజమ్మ, అనంతయ్యగారు, పక్కింటి రమణమ్మ – వాళ్ళేఉన్నారు వాళ్ళు తప్ప వేరెవరూ ఇంట్లోకి రాలేదు ఇంతవరకూ

వీళ్ళలో ఎవరో ఒకరు తీసి ఉంటారు

అయాచితంగా చేతిలోని డబ్బు వంద రూపాయలు పోవటంతో వసంతలో ఉక్రోషం పెరిగింది ఆమె ఉద్దేశ్యంలో సుబ్రమణ్యం అలాంటివాడు కాదు శేఖరానికి అతనిమీద ఏమంత సదభిప్రాయము లేక పోయినా వసంతకు అలాంటి అనుమానాలేవీ లేవు పక్కింటి రమణమ్మ విషయానికొస్తే, ఆవిడకు కావలసినంత ఉంది దొంగతనం చేయాల్సిన కర్మ ఆవిడకేముంది? రాజమ్మ ఇంట్లో పనిమనిషిగా చేరి సంవత్సరం పైగా అవుతున్నది ఎప్పుడూ అది ఇలాంటి పనులు చేయలేదు అయినా ఆ సమయంలో అది కూడా అక్కడే ఉన్నది కనుక దానిని అనుమానించక తప్పదు

ఇక అనంతయ్యగారు అయన గుర్తుకు రావటంతో వసంత కొంత ఇరుకున పడాల్సి వచ్చింది ఆముసలాయన అప్పుడప్పుడూ తమ ఇంటికి వచ్చి పేపరు చదివి పోతుంటాడు శేఖరం ఇంట్లో ఉన్నప్పుడు ఆయనగాని వస్తే తనతో పాటు ఆయనా టీ తీసుకొనే దాకా శేఖరం వదిలేవాడు కాదు ఆసందు మొదట్లో ఉన్న ఒక చిన్న పాత ఇంటిలో అనంతయ్య అద్దెకుంటున్నాడు అతనితోపాటు భార్య కామాక్షమ్మా, వారి చిన్న కొడుకూ ఉంటున్నారు అతనికి ఇంకా ఇద్దరు మగసంతానం ఉండేవారట గానీ పెళ్ళిళ్ళయ్యాక వారు వేరే కాపరాలకు పోయారట నెలవారి పెన్షన్ ద్వారానూ, పిల్లలకు ప్రయివేట్లు చెప్తూనూ కాలం గడుపు తూంటాడాయన ఈ మధ్య నొకసారి జబ్బుపడి మరీ కోలుకున్నాడు అప్పుడప్పుడూ వచ్చి శేఖరం దగ్గరనుండి పదీ పరకా అప్పుగా తీసికెళ్ళటమే గాని ఏ నాడూ బదులు తిర్చినట్టు కనబడలేదు శేఖరం దృష్టిలో ఆయనెంత పెద్దమనిషైనా– వసంతకు మాత్రం అనంతయ్య పట్ల ఏదో అసంతృప్తి ఉండేది ఆ కారణంగానే పనిమనిషితో పాటు, ఆయన్ని కూడా అనుమానించ సాగింది వసంత

శేఖరం ఊరినుండి తిరిగి వచ్చినాక ఈ విషయం అతనికి చెప్పినా– పని మనిషి – అలాంటిది కాదంటాడు ఇక అనంతయ్య ఊసెత్తితే అసలే నమ్మడు పైగా అతని దృష్టి ముందు సుబ్రమణ్యం మీదికిపోతుంది మీ మావయ్య కాస్త చేతి వాటం ఉన్న మనిషే అని అప్పుడప్పుడూ తనతో అంటూ ఉండటం పాతవిషయమే

దీనివల్ల వసంతకు ఏం చెయ్యాలో పాలుపోలేదు శేఖరం వెళ్ళి రెండు రోజులు గడిచినా ఇంకారాలేదు ఎంత కూడదనుకున్నా పోయిన డబ్బు గురించి ఆలోచించ కుండా ఉండలేకపోతున్నది వసంత పనిమనిషిగాని, అనంతయ్యగాని తీసి ఉండాలి అది వారిద్దరిలో ఎవరో తేల్చుకోవటం అంతుబట్టక గోళ్ళు కొరుక్కో సాగింది

ఆ మరునాడు రమణమ్మ తమ ఇంటి కొచ్చినప్పుడు ఇక ఉండలేక వసంత తన బాధంతా ఆమె ముందు వెళ్ళ గ్రక్కింది రమణమ్మ కళ్ళు ఇంతింత చేసి నోరు కూడా చాపేసింది విడ్డూరంగా అంతటి నేరం ఆరోజు జరగటం, ఆ సమయంలో తాను అక్కడే ఉండటం తన పూర్వ జన్మ దుష్కృతం అన్నట్టు వాపోయింది తన ఇంటిలో టి వి గురించీ, మొగుడుగారి బ్యాంకు హోదా గురించి కొంత బోదించి తన అత్త గౌరవాన్ని వ్యాఖ్యానిస్తూ బాధపడింది దానితో, ఆవిడగారిపై తన కసలు అనుమానమే లేదనీ ఏదైనా సలహా నిమిత్తం అలా చెప్పటం జరిగిందనీ వసంత క్షమాపణలు చెప్పుకోవాల్సి వచ్చింది

అందువల్ల రమణమ్మ కొంత స్మిమిత పడి, దీర్ఘంగా ఆలోచించి, పనిమనిషికి అంత ధైర్య ముండదనీ, అనంతయ్యే ఆపని చేసి ఉంటాడని నిర్ణయించిందావిడ ఇంకాస్త చురుగ్గా ఆలోచించి, అనంతయ్య ఆర్థిక పరిస్థితులను తాను తమ డాబా మీద నుంచే నిత్యం చూస్తూ అంచనా వేస్తుంటుంది కనుక అతనికే ఆడబ్బు సంగ్రహించే అవసరం ఎక్కువగా ఉన్నట్టు కరారు చేసింది పైగా వసంతకు కలిగిన ఒకటి రెండు శంకలను రమణమ్మ చక్కగా తీర్చిపెట్టింది – వందతీసినవాడు మిగతా నాలుగొందలూ ఎందుకు వదిలేసినట్టు? అని ప్రశ్నించింది వసంత.

అదో తెలివైన దొంగతనం! అంటూ చాలా చాలా చెప్పుకొచ్చింది రమణమ్మ పరిచయాలు చెడిపోకుండా ఉండేందుకు అదో టెక్నిక్ – అని ఆ సందేహాన్నినివృత్తి చేసింది

"నువ్వేపని చెయ్యకే వసంతా! ఎందుకైనా మంచిది మీ పని మనిషి మీద ఒక కన్ను వేసిఉంచు. ఆ అనంతయ్య సంగతి నేను చూసుకొంటాను" అని భరోసా ఇచ్చి వసంత ఇచ్చిన చిక్కని టీ సేవించి, ఆ తయారీని ప్రసంసించి మరీ నిష్క్రమించింది రమణమ్మ

పాలబాకీ, కిరాణా బాకీలు ఇలా అన్నిటికీ లెక్క చూసుకొంటే ఆనెల తాను కట్టాల్సిన నెలవారీ 100 రూ ల చీటీకి డబ్బు తక్కువయ్యింది, ఇంకా రెండు నెలల పాటు రెండొందలు చెల్లిస్తే పదివేల చీటీడబ్బు చేతికొస్తుంది. ఆ ముదనష్టపు వాళ్ళు ఆపని చేయకుండా ఉంటే ఈ ఇబ్బంది కలిగేదికాదు శేఖరం వచ్చేసరికి ఇంకా ఆలస్యం అవుతుందేమో ..

వసంతకు ఆ వందరూపాయలు [illegible] పోయిన వారిని మింగేయాలన్నంత కోపం వచ్చింది ఆ ఊపులో పనిమనిషి రాజమ్మని పిలిచి నాలుగు దులిపేయడంతో అది గొల్లు మని గోలెడుతూ గంతులేసింది నూకాల తల్లి సాచ్చుంగా నాకా డబ్బు సంగతి తెల్వమ్మగారూ అంటూ నెత్తీ నోరూ కొట్టుకొందది దాని పిల్లల మీదా, మొగుడి మీదా కూడా సత్య ప్రమాణాలు చేసేసింది

దాని తతంగం అంతా చూస్తే వసంతకు భయమేసి, ఉన్నా పరువు వీధి కెక్కుతుందేమో నని, అంతటితో దాన్ని వదిలేసింది

ఆ సాయంత్రం రమణమ్మ వసంత గురించి నేరుగా వంటగదిలోకే వచ్చేసింది రావటం ఆలస్యం, పాము బుసలాంటి ప్రత్యేక స్వరంతో వసంత చెవిలో విషయాన్ని ఊదింది

ఆవిడ ఈ నాలుగు రోజులూ పనిగట్టుకొని అనంతయ్య గారి మీద నిఘా వేసిందట ఆప్రక్కింటి వారినీ, ఈ పక్కింటి వారినీ కెలికి కూపీ లాగిందట సరిగా ఏరోజైతే వసంత ఇంటిలో వందరూపాయలు పోయినవో అదే రోజున అనంతయ్య వాళ్ళ ఇంటాయనకు నూరురూపాయలు అద్దె చెల్లించాడట దానికీ దీనికీ సంబంధం ఎలా కుదిరిందో వివరించుకొచ్చింది రమణమ్మ

అప్పటికే నాలుగు నెలల అద్దె బకాయి పడి ఉన్నాడట అనంతయ్య ఇల్లుగలాయన రోజూ రావటం, అద్దైనా చెల్లించాలనీ లేకుంటే ఇల్లు ఖాళీ చేయాలనీ వీధంతా వినబడేలా కేకలు వేయటం రోజూ జరుగుతున్నదేనట ఆ ముందురోజ కూడా ఇంటాయన వచ్చి కేకలు వేసి పోయాడట ఎప్పుడూ గంజి మెతుకులతోనే కాలక్షేపం చేస్తున్న వారు హఠాత్తుగా వందరూపాయల అద్దె ఎలా తీర్చగలిగారు?

సరిగ్గా వందరూపాయలు! అదేరోజున!

అనంతయ్య ఆర్థిక పరిస్థితి ఆ వరసలో అందరికీ తెలిసినదే పిల్లలకి ప్రయివేట్లు చెప్పడం వల్ల ఆయన సంపాదించేది బహుస్వల్పం అతనికి వచ్చే పెన్షన్ కూడా దేనికీ సరిపోనిది. కామాక్షమ్మ కూడా వీళ్ళనీ వాళ్ళనీ ఉప్పు, పప్పు – అప్పుగా అడుగుతునే ఉంటుంది వీటికి తోడు అనంతయ్య గారి రెండో అమ్మాయి సంసారం సరిగా సాగక వచ్చి పుట్టింట్లోనే ఉందట కొన్నాళ్ళుగా. అనంతయ్య గారు శేఖరాన్ని ఏదో ఒకటి అడిగి తీసుకెళ్ళటమే కాక, ఈ మధ్యనే పది పాసైన చిన్న కొడుక్కి ఎక్కడైనా పని చూసి పెట్టమని కూడా అడుగుతున్నారు. ఆ స్థితి గతుల్ని గురించి లోకానికి వేరే చెప్పాలా? ఆకుటుంబంలోని ఆర్థిక సంబంధమైన ప్రతి చిన్న విషయం ప్రతి ఇబ్బందీ అప్రయత్నంగానే చుట్టు ప్రక్కల వారికంట బడుతుంటాయి. కలిమి ఎంత కాంతిగా కనిపిస్తుందో, లేమి అంత చీకటిగా కనిపిస్తుంది

ఇంతకన్నా కారణాలు ఏమికావాలి అనంతయ్యను అనుమానించడానికి. పైగా రమణమ్మ కూడా బలమైన సాక్ష్యాన్ని తీసుకొచ్చింది అదీ గాక ఆరోజు

# "పెద్దతనం"

మొదలు అనంతయ్య తమ ఇంటికి రావటం మానేశాడు కనీసం పేపరు కోసం కబురైనా పెట్టలేదు

ముసలినక్క! ఇంత వయసొచ్చి అదేంపని? ఇళ్ళకు రావటం, కాపీలూ టిఫిన్లూ సేవించడం, పడీ పరకా పుచ్చుకోవటం, చేతికి దొరికింది మాయం చేయటం తగిన బుద్ధి చెప్పాలనుకొంది వసంత

ముందా ముసలాణ్ణి పిలిపించి ఇంటద్దె ఎలా చెల్లించాడో, కథేమిటో అడగాలనుకొన్నది కానీ రమణమ్మ అది పద్ధతి కాదంది జరిగింది ఎలాగూ జరిగిపోయింది దొంగను వీధిలోకి లాగాలంటే నోరు పారేసుకోరాదు ఒకవేళ అనంతయ్య గాని నిరపరాది అయినట్లయితే ముందు తాము ఫూల్స్ అవాలి

అందుకే రమణమ్మ ఒక చిట్కా చెప్పింది చెప్పట మేమిటి? అది తానే అమలుపరచింది

అలా వెళ్తూ వెళ్తూ ఆపక్కింటి పార్వతిని పిలిచి పాపం వసంత వాళ్ళింట్లో వంద రూపాయలు పోయాయట రోజు వాళ్ళింటి కెళ్ళే అనంతయ్య అప్పట్నించీ ఆ చాయలకే పోలేదట అని చల్లగా నిప్పు తగిలించింది ఆ ఏముంది? ఆ ముసిలాడే పట్టుకుపోయుంటాడు చాలా అవస్థల్లో ఉన్నారు కూడా అంది పార్వతి తడుముకోకుండా

రమణమ్మ అనుకున్నట్టే అంతా సాఫీగా జరిగి పోయింది తన పేరు పైకి రాకూడదు ఊరంతా రాజుకు పోవాలి అనంతయ్య దొంగతనం అందరికీ తెలియాలి - అదీ ఆమె చిట్కా —

ఆనోటా ఆనోటా విషయం అనంతయ్య భార్య కామాక్షమ్మ వరకూ వచ్చింది ఆవిడ గుడ్ల నీళ్ళు కుక్కుకొని ఏడుస్తూ ఉండిపోయింది అనంతయ్యకు ఈ విషయమే తెలియనివ్వ లేదావిడ ప్రతి దానిని దేముడికి వదలి వేసి రోజులు గడపటం ఆవిడకు అలవాటే

★ ★ ★ ★ ★

శేఖరం అప్పుడే ఊరినుండి వచ్చాడు నవ్వుతూ వస్తున్న అతనిని చూడగానే వసంత కళ్ళు సంతోషంతో మెరిసాయి అతని చేతిలోని బ్యాగును అందుకొంటూనే వసంత ఉత్సాహంగా

ఐదువందలకు బదులు నాలుగు వందలే ఉండటం, అదేరోజు అనంతయ్య ఇంటి అద్దె చెల్లించడం, ఆనాటి నుండి అతను తమ ఇంటికి రాకపోవటం – ఇదంతా చెప్పుకొచ్చింది వసంత రమణమ్మ పాత్రను కూడా వర్ణించి చెప్పింది అనంతయ్య కొడుక్కి పనిఇప్పించే ప్రయత్నం మానుకోమని భర్తని హెచ్చరించింది చివరగా

శేఖరం బట్టలు మార్చుకొంటూ అంతా మౌనంగా విన్నాడు భార్య ఇచ్చిన టీ కప్పు అందుకుంటూ, వసంతా నువ్వు చాలా పొరబడ్డావు నేను షర్టులో ఉంచింది నాలుగువందలే' అని చెప్పాడు

వసంత నమ్మలేనట్లు చూసింది

జేబులో ఐదు వందలు ఉంచానను కొని పొరబడ్డాను తీరా నేనుస్టేషన్‌లో చూసుకొంటే ఒక వంద ఎగస్ట్రా వచ్చింది అన్నాడు శేఖరం

మరి నేను లెఖ్ఖ పెట్టినప్పుడు ఐదొందలు న్నట్టున్నాయి!? తేరుకుంటూ అడిగింది వసంత

అది నీ సైకలాజికల్ ఫీలింగ్ నేను ఐదువందలు అన్నాను కనుక నువ్వు అంతే అనుకున్నావు పైగా ఆ రోజు బాబుకి దెబ్బ తగిలిన కంగారులో కూడా ఉన్నాం అని గుర్తు చేసాడు శేఖరం

వసంత క్రుంగిపోయినట్టయిపోయింది

శేఖరం ఆమెని సమీపించి ఆ రమణమ్మలాంటి వారి బుద్ధి మంచిదికాదు గోరంతలు కొండంతలు చేసేరకం అలాంటి వారితో కలసి ఆ పెద్ద మనిషిని అనవసరంగా రచ్చ కీడ్చావు ఒకప్పుడాయన ఎంతో కలిగి ఉన్నవాడు ఎన్నో కుటుంబాలను నిలబెట్టిన వాడు ప్రస్తుతం ఆయన స్థితి బాగుండని మాట నిజమే అలా అని నిందలు వేస్తామా? ఒక వేళ ఆయనా డబ్బు తీసుకున్నా అతను నాకు తండ్రివంటివాడు నాకది బాధనిపించదు నువ్వు చాలా తప్పు చేసావు అన్నాడు

వసంతకు పశ్చాత్తాపంతో ఆరాత్రి నిద్రపట్టలేదు శేఖరం ఆమెను ఎంతో ఓదార్చ వలసి వచ్చింది

మరునాడు శేఖరం చెప్పడంతో, వసంత అనంతయ్య గారింటి కెళ్ళి కామాక్షమ్మతో జరిగిన పొరపాటు వివరించి క్షమించమని కోరింది అసలీ పుకారు ఎలా వచ్చిందో తనకు తెలియదని చిన్న అబద్ధమాడి కొంతసేపుండి మంచీ చెడ్డా మాట్లాడి ఆప్యాయంగా తిరుగుముఖం పట్టింది వసంత అంతేగాక ఆమరునాడే శేఖరం అనంతయ్య గారి అబ్బాయికి ఎక్కడో పనిచూసి పెట్టడం జరిగింది వీటితో అంతవరకూ అనంతయ్య గారి మీద రేగిన దుమారమంతా మటుమాయమైపోయింది

★ ★ ★ ★ ★

ఒకరోజు రాత్రి డాబా మీద పడుకొన్నప్పుడు ఎందుకనో ఆవేళ జరిగిన సంగతి గుర్తు కొచ్చింది శేఖరానికి

ఆ రోజు తాను ఊరి ప్రయాణంలో కంగారుగ ఉండటం, వసంతని జేబులో డబ్బు తీయమనటం, అంతలో బాబుకి దెబ్బ తగలటం వసంత తీసిన డబ్బు తిరిగి షర్టులోనే ఉంచి అక్కడే పడేయటం - అన్ని దృశ్యాలూ శేఖరానికి గుర్తు కొచ్చాయి

అప్పుడు తను కాగితాలు ఫైలు చేస్తూ చూసాడు– వసంత ఆయింట్ మెంట్ తెచ్చేందుకు లోపలికి వచ్చినప్పుడు, అనంతయ్యగారు యదాలాపనగా షర్టు జేబులోనిడబ్బు చూడటం జరిగింది ఆయన క్షణం సేపు ఆగి ఆ డబ్బు పైకి తీసి ఒక కాగితం మాత్రం తీసుకొని మిగతాది కంగారుగా జేబులో కుక్కేసారు

ఇంకా ఆదృశ్యం తన హృదయంలో ఫోటోలా హత్తుకునుంది

అనంతయ్యగారు 'ఆ పని' చేయటం కళ్ళారా చూసినా నమ్మ బుద్ధవలేదు ఏదో క్రొత్తగా వింతగా అనిపించింది ఎందుకనో గాని ఆసమయంలో తాను అక్కడి నుంచి దృష్టి తిప్పేసు కున్నాడు తాను లోపల కిటికీలో నుండి తనని గమనించిన విషయం ఆయనకు తెలియక పోవటం ఒకందుకు మంచిదే

అనంతయ్యగారు ఒకప్పుడు బాగా ఉన్నవాడు దాన దర్మాలు చేసి, పరిస్థితులు పాడయి ఈ రోజు

## కార్మి సాహసం



ఓసారి ఒక పదిమంది ఫ్రెండ్స్ కలిసి బాసర్ పిక్‌నిక్‌కి వెళ్ళాం అప్పటికి యింకా బస్ బ్రిడ్జి కట్టలేదు రైల్వేస్టేషను నుండి మట్టిరోడ్ ఎక్కి నది దగ్గరకు వెళ్ళాం మా ఫ్రెండ్ శైలజ డ్రెస్ ఛేంజ్ చేసుకోవటానికి చెట్టు వెనక్కి వెళ్ళి కెవ్వున కేకవేసింది మేం గాభరాగా వెళ్ళేసరికి తను నడుందాకా ఊబిలోకి వెళ్ళిపోయింది చిన్న గుంట లాగా వుంది పొరపాటున కాలు స్లిప్ అయిందట నేను వెంటనే తన చేయిపట్టుకుని బలంగా పైకి లాగసాగాను ఆ లాగటంతో తను పైకివచ్చిందిగాని, నేను అందులోకి దిగిపోయాను నేను బాగా పొడుగు వెనక్కి వెంటనే ఒంగి నేలమీద చేతులు ఆనించి, కాళ్ళు బలంగా విదిలిస్తూ పైకి ఒరిగాను యోగాభ్యాసాలు వేసే శరీరం కాబట్టి సులభంగాపైకి వచ్చాను

మా ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యానందాలతో చుట్టూచేరి ఒకటే అభినందించారు తనకోసం అంత రిస్క్ తీసుకున్నందుకు శైలజ ఆనందంతో నన్నుపట్టుకుని ఏడ్చేసింది కూడ

కె. పద్మజ, సాలు (మహారాష్ట్ర)

బ్రతుకే కష్టంగా గడిచే స్థితి ఏర్పడింది. ఎన్నో కుటుంబాలను నిలబెట్టిన వాడు. మంచితనం, నిష్కపటం తప్ప మరో లోకం తెలియని మనిషాయన. ఆయన ఆర్థిక పరిస్థితి పాడైన సంగతి తనకు తెలిసిందే. తరచూ ఆయన తనని డబ్బు సాయం అడగటం, తను ఇవ్వటం జరుగుతూండేది. ఆయన దానిని అప్పుగా భావిస్తున్నా తనకా ఉద్దేశ్యం ఏనాడూ లేదు. తీసి కెళ్ళిన సొమ్ము తిరిగి ఇవ్వలేని పరిస్థితి అవటంతో అనంతయ్యగారు తనలో తను బాధపడు తున్నారన్న సంగతి తను గ్రహించక పోలేదు. ఒకోసారి ఇంతో అంతో డబ్బు అవసరమై తనను అడగాలని వచ్చి, అడగలేక సంశయిస్తూ ఉండి పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ కారణంగానేమో, తరచూ ఇంటికి వచ్చే ఆయన చాలా మట్టుకు రావటం తగ్గించు కున్నాడు. బహుశా ఇంటి అద్దె విషయంలో పరిస్థితి విషమించడంతో ఆ రోజు అనుకోకుండా కంటబడిన ఆ డబ్బులో కొంత తీసుకొన్నాడాయన.

అతి నికృష్టావస్థలో ప్రతి మనిషిలోనూ, అతనెంత ఉత్తము డైనా — ఆ బలహీనత మెదులు తుందేమో....

ఎంత ఆర్థిక ఇబ్బందిలో ఉండక పోతే ఆ పని చేస్తా డాయన! తను కలిగి ఉన్నప్పుడు ఎందరికో ధన సహాయం చేసిన ఆయన, ఆపని చేసాడంటే — తనగత జీవితాన్నీ, తన ఆశయాలనూ, తన స్వభావాన్నీ తను గుర్తించ లేనట్టి స్థితిలో ముంచివేసిందేమో అతని లేమితనం. కష్టాల రాపిడిలో నలుగుతున్న ఆ వృద్ధుడి వ్యక్తిత్వం ఆక్షణంలో చలించి పోయిందేమో .... నెలవు తప్పిందేమో.....

కాకపోతే 'అనంతయ్యగారు' దొంగతనం చేయటమా? ఒక లక్షాధికారి తనకోసం గాక ఎవరికోసమో ఒకరూపాయి దొంగిలించినట్టుంది— ఆ వ్యవహారం.

తన దృష్టిలో అనంతయ్యగారు చేసిన 'ఆ పని' ఆయన పెద్ద తనానికి ఏ లోపాన్నీ కలిగించ లేక పోయింది. ఒక వేళ ఏదైనా మచ్చ కలిగినా అది చంద్రునిలోని మరకలాంటిదే!

అనంతయ్య గారి లాంటి వారు అక్కడక్కడా ఉంటారు. నిస్వార్థంతో, మానవత్వంతో తమకున్న దంతా లోకంపాలు చేస్తారు. లేమినెత్తిన పడినాక నిస్సహాయ స్థితిలో కాలం గడుపుతారు. ఒకవేళ వారు ఏదైనా తప్పు చేసినా వేలెత్తి చూపించే సాహసం తనలాంటి వారికి చాలదు. అంతటి అర్హత తమకు లేదుకూడా.

అందుకేనేమో ఆయన విషయంలో వసంతకు అబద్ధం చెప్పినా మనసు కది వెలితిగాలేదు.

కాస్త బుర్ర ఉపయోగించి భార్య తొందరపాటును దిద్ద గలిగి నందుకు శేఖరం హాయిగా నవ్వుకున్నాడు. ●





## జండు బామ్
## జలుబు, తలనొప్పి, బాధల్ని క్షణంలో పోగొట్టేది.

పొద్దుటి నుంచి సాయంత్రం వరకు పనివత్తిడి... దానికి తోడు జలుబు-రొంప కూడా పట్టుకు పీడిస్తూంటే, ఆ యాతన భరించలేం. అందుకే జండు బామ్. జలుబు-రొంప మాత్రమే కాదు, తలనొప్పి, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, బెణుకులు, వీటన్నిటి నుంచి ఉపశమనాన్నిస్తుంది. ఇటువంటి ఇంకే ఇతర బామ్ కన్నా ఎంతో ఎక్కువ ప్రభావం గలది. రంగు లేనిది కావడం వల్ల మరకలు పడతాయేమోననే భయం లేదు. జిడ్డు లేనిది కావడం వల్ల, మీరు ఇంట్లోనైనా, బయటనైనా మాలిష్ చేసుకోవచ్చు. పైగా ఇది సువాసన గలది కూడా.
జండు బామ్‌ని తక్కువ మోతాదులో వాడితే చాలు. అంచేత ఇది పొదుపైనది. కోమలమైన చర్మాన్ని కూడా లాలిస్తుంది. అందుకే తల్లులంతా తమ కుటుంబం కోసం జండు బామ్ కావాలంటారు. కొనేటప్పుడు, సీసా మీద ఎర్ర సీల్‌ని చూసి మరీ కొనండి.

5, 10, 30, గ్రాములలో దొరుకుతోంది.




ULKA-Z-2-89 TEL

జండు బామ్ నొప్పిహరించే బామ్